ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
సోమవారం 29 సెప్టెంబర్ 2025 పేజీలు : 10

## అధ్వానంగా మారిన ఖాజీపూర్ రహదారి



నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని కాజీపూర్ గ్రామానికి వెళ్లే రహదారి గుంతలుగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కోట్ల రూపాయలతో ఖాజీపూర్ గ్రామానికి ప్రభుత్వం రోడ్డు మంజూరు చేయడం అయిన కూడా ఖాజీపూర్ రోడ్డు ప్రక్కల మట్టి తీసి వదిలేయడం జరిగింది. ఖాజాపూర్ గ్రామ రోడ్డును తొందరగా పూర్తి చేయాలని వాహనదారులు కోరుతున్నారు. మద్దూర్ మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలతో అని ప్రజలు ఆరోపిస్తున్నారు. మద్దూర్ మండల కేంద్రం నుంచి ఖాజీపూర్ వరకు కోట్ల రూపాయలతో గతంలో బీటీరోడ్డు నిర్మాణం ప్రారంభించారు కానీ పనులు జరగడం లేదు. రోడ్లు గుంతలమయంగా కావడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

## డైలీ వేజ్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలి

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి పర్మినెంట్ చేయాలని కోరుతూ కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజా నర్సింహ కు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.



## నల్లమల్ల జన గర్జనతో...

# కాంగ్రెస్ పతనం



రేవంత్ పులి కాదు.. నల్లమల్ల నక్క..!

నల్లమల్ల ఎత్తిపోతల పథకాన్ని విస్మరించిండు

అచ్చంపేట నుంచి రేవంత్ రెడ్డికి బొంద పెట్టాలి

420 హామీలతో.. గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

కెసిఆర్ హయంలోని 90 శాతం ప్రాజెక్టులు పూర్తి

సీఎంరేవంత్ రెడ్డి మాటలు చాలా బాధాకరం

బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నల్లమల్ల జనగర్జనకు భారీగా తరలివచ్చిన గులాబి శ్రేణులు

కర్ణాటక రాష్ట్రంలో ఆల్మట్టి డ్యాం పై 70 వేల కోట్లతో ఐదు మీటర్లు ఎత్తు పెంచుతుంటే.. సీఎం రేవంత్ అడ్డుకోవడం లేదని, సీఎం రేవంత్ రెడ్డి పులి కాదని నల్లమల్ల నక్క అని బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం అచ్చంపేట ప్రాంతంలో జన గర్జన సభకి రాగ, అచ్చంపేట ఇంచార్జ్ నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, మాజీ మంత్రులు ఘనంగా స్వాగతం పలికారు. పట్టణంలో కేటీఆర్ రోడ్ షో కి భారీగా పార్టీ శ్రేణులు ప్రజలు అభివాదం చేశారు. అచ్చంపేట నల్లమల్ల జనగర్జన బహిరంగ సభకు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అధ్యక్షత వహించగా, కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.



# మనం సన్న బియ్యం అంటూ రేషన్ షాపుల ముందు బారులు.

బియ్యం సన్నగా ఉన్నాయా లేదా. అని చూస్తున్నామా.

**కొల్లాపూర్ సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి.** కేంద్ర ప్రభుత్వం సన్నబియ్యం తెలంగాణ రాష్ట్రానికి ఇస్తున్నది. ఎవరు ఇస్తున్నారు అనే విషయాన్ని ఆలోచన చేయాలి. బిజెపి పట్టణ కార్యాలయంలో. ప్రెస్ మీట్ సమావేశంలో మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు తమటం సాయి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ. గ్రామాలలో మేషన్ దుకాణాల వద్ద బారులుగా నిలబడి సన్న బియ్యం తీసుకుంటున్నా ప్రజలు మరల రేషన్ డీలర్లు స్లిప్పు ఇవ్వమని అడగండి ఎందుకంటే అందులో భారతీయ జనతా పార్టీ పేద ప్రజలకు ఇస్తున్న బియ్యం గురించి వివరించి ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజా పాలన ప్రభుత్వాల అని గొప్పలు చెప్పుకుంటున్నారు. సన్న బియ్యం కూడా మేమే ఇస్తున్నాము అని గొప్పగా ప్రజలతో చెబుతున్నారు, కేంద్ర ప్రభుత్వము ద్వారా పేద ప్రజలకు ఇస్తున్న బియ్యము 30 కిలోలు. అందులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఐదు కేజీలు యాడ్ చేసుకుని 30 కేజీల బియ్యం మొత్తం మేమే ఇస్తున్నామని గొప్పలు చెబుతున్నారు, భారతీయ జనతా పార్టీ ప్రతి గ్రామంలో వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గ్రామాలలో నిలబెడుతున్నది అని మాట్లాడారు. ప్రతి పల్లెలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగిరే విధంగా ప్రతి భారతీయ పార్టీ కార్యకర్త సైనికుడు లాగ పనిచేస్తుందని మాట్లాడారు. కోన్.పుషా అన్న కొల్లాపూర్కు



భారతీయ జనతా పార్టీ హైవే రోడ్డు తెచ్చింది హైకాన్ బ్రిడ్జి తీసుకువచ్చిన ఘనత భారతీయ జనతా పార్టీకి ఉంది అనే విషయము కొల్లాపూర్ మండల ప్రజలు గమనించాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించాలని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో.తమటంసాయి కృష్ణ గౌడ్.బిజెపి పార్టీ నాయకులు. జిల్లా నాయకులు సందు రమేష్. జిల్లా నాయకులు శ్రీనివాస్ యాదవ్. మండల నాయకులు. గ్రామ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.


# మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి కి గిరిజన ఆశ్రమ హాస్టల్ వర్కర్స్ వినతి పత్రం.

**కొల్లాపూర్ సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి.** గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలి.బి శివ వర్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు. కొల్లాపూర్ మండల కేంద్రంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డికి తన నివాసంలో ఏవిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి శివ వర్మ మాట్లాడుతూ. గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ లో పనిచేస్తున్నటువంటి వర్కర్లను పర్మినెంట్ చేయాలని. జీవో నెంబర్ 64 ను నిలిపివేయాలని పాత పద్ధతిలోనే కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని పెండింగ్ వేతనాలు చెల్లించాలి ఐదు సంవత్సరాలు దాటినంటి కార్మికులను సర్వీసున్న వారందరినీ పర్మినెంట్ చేయాలి, గత సమ్మె కాలం వేతనాలు చెల్లించాలి కొత్తగా పెరిగిన



పనిభారానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలి. పూర్తి కాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లించాలి. విద్యార్థులతో పాటు కార్మికులకు రెండు జతల యూనిఫామ్ మరియు ఐడి కార్డులు ఇవ్వాలి, 12 నెలలకు వేతనాలు ఇవ్వాలి దసరా సెలవులు సంక్రాంతి సెలవులు కూడా కలుపుకొని వేతనాలు చెల్లించాలి. కార్మికులకు అందరికీ పది లక్షల ప్రమాదం భీమా కల్పించాలి వేతనంతో కూడిన వారాంతపు సెలవులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అందరిని పర్మనెంట్ చేస్తామని హామీలు ఇచ్చిందని ఎన్నికల అయిపోయిన అనంతరం కార్మికుల్ని పట్టించుకునే నాధుడు కరువయ్యాడని చనిపోయిన వర్కర్స్ స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ హాస్టల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి వర్కర్ పోస్టులను భర్తీ చేసి విద్యార్థుల సమస్యల్ని పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేనియెడల సిఐటియు ఆధ్వర్యంలో సమరసిర పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వైస్ వర్కర్స్ సమస్యలు ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని కార్మికుల్ని పెర్మనెంట్ చేసి కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని లేని ఎడల రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని నిర్వహిస్తామని వారి సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో .ఆవాజ్ జిల్లా కన్వీనర్ ఎండి సలీం కెవిపిఎస్ మండల కార్యదర్శి రాజు నాయకులు సంజీవ్ పవన్ కుమార్.యూనియన్ రాష్ట్ర నాయకులు బి దామోదర్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, వర్కర్స్ యూనియన్ నాయకులు శారద మని బాలస్వామి, రమణమ్మ, పార్వతమ్మ, సాయికుమార్, శారదామని, ఉషమ్మ, రంగమ్మ, ఉసమ్మ, చెన్నమ్మ, లక్ష్మీ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు

## నరహరి బాల కృష్ణయ్యను సత్కరించిన తుల్జా భవాని కమిటీ సభ్యులు



నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నరహరి బాలకృష్ణయ్య సేవలను గుర్తించి ఆదివారం తుల్జా భవాని మండపంలో దంపతులను ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి వారి సాంప్రదాయ ప్రకారంగా నరహరి బాలకృష్ణ దంపతులను చీర సారే దుస్తులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు హెచ్.ఆనంద్ జి,మోతీ కుమార్, నవీన్ హొదేకర్,సంతోష్ కుమార్, సంతోష్ మోల్కరి,గోవింద్ జి,రాఘవ,నవీన్ పీజే పాల్గొన్నారు

## డాక్టర్ మందా సురేఖకు సాహితీ కిరీటి అవార్డు



నాగర్ కర్నూల్ : 28 సెప్టెంబర్ ప్రజా జ్యోతి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డా.మంద సురేఖకు శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని బిర్లా ఆడిటరియంలో జరిగిన సాహితీ పట్టాభిషేక మహోత్సవంలో సాహితి కిరీటి అవార్డును ఈశ్వరి భూషణం, కత్తిమండ ప్రతాప్ కుమార్,నాలేశ్వరం శంకరం, కావూరి శ్రీనివాస్ శర్మ,గరిమెళ్ళ రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేశారు. అనంతరం తెలుగు సాహిత్యరంగంలో సామాజిక చైతన్యం, సృజనాత్మకత, తెలుగు భాష, వైభవం, సంస్కృతి, సంప్రదాయాల అభివృద్ధికి సురేఖ చేసిన కృషిని, చేసిన సేవలను కళావేదిక సభ్యులు కొనియాడి జ్ఞాపికతో,శాలువలతో సత్కరించారు.

## కేఎస్ఐ కాల్వకు గండి! వృధాగా నీరు!!



నాగర్ కర్నూల్ : 28 సెప్టెంబర్(ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని పోతేపల్లి సమీపంలోని పోతేపల్లి – వెల్దండ రహదారిలో కె.ఎల్.ఐ కాలువ బ్రిడ్జ్ సమీపంలో కేఎస్ఐ కాల్వకు ఆదివారం తెల్లవారుజామున గండిపడి నీరు వృధాగా అవుతుందని, రైతులకు నష్టం జరగకుండా సంబంధిత అధికారులు గండిపడ్డ కాల్వకు త్వరితగతిన మరమ్మత్తులు చేయించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. పంట పొలాలకు సాగునీరు అందించే కేఎస్ఐ కాల్వకు ఇటీవల ఆగస్టు 10న లచ్చపురం సమీపంలోని గండి పడగా, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ఆ పనులను అధికారులు ఇటీవలే గండికి మరమ్మత్తులు పూర్తి చేశారు. ఈ కాలువ ద్వారా పూర్తిస్థాయిలో చివరి ఆయకట్టు మాడుగుల మండలం నాగిళ్ల వరకు రైతులకు సాగు నీరు అందడమే లక్ష్యం. టీవల కురుస్తున్న వర్షాలకు నీటి ఉధృతికి కాల్వకు పోతేపల్లి సమీపంలోని గండి పండింది. దీంతో తమ పంటలు నీట మునిగి నష్టం పోతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# నల్లమల్ల జన గర్జన తో... కాంగ్రెస్ పతనం

రేవంత్ పులి కాదు.. నల్లమల్ల నక్క..!

నల్లమల్ల ఎత్తిపోతల పథకాన్ని విస్మరించిండు

అచ్చంపేట నుంచి రేవంత్ రెడ్డికి బొంద పెట్టాలి

420 హామీలతో.. గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

కెసిఆర్ హయంలోని 90 శాతం ప్రాజెక్టులు పూర్తి

సీఎం రేవంత్ రెడ్డి మాటలు చాలా బాధాకరం

బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నల్లమల్ల జనగర్జనకు భారీగా తరలివచ్చిన గులాబీ శ్రేణులు








**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కర్ణాటక రాష్ట్రంలో ఆల్మట్టి డ్యాం పై 70 వేల కోట్లతో ఐదు మీటర్లు ఎత్తు పెంచుతుంటే.. సీఎం రేవంత్ అడ్డుకోవడం లేదని, సీఎం రేవంత్ రెడ్డి పులి కాదని నల్లమల్ల నక్క అని బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం అచ్చంపేట ప్రాంతంలో జన గర్జన సభకి రాగ, అచ్చంపేట ఇంచార్జ్ నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, మాజీ మంత్రులు ఘనంగా స్వాగతం పలికారు. పట్టణంలో కేటీఆర్ రోడ్ షో కి భారీగా పార్టీ శ్రేణులు ప్రజలు అభివాదం చేశారు. అచ్చంపేట నల్లమల్ల జనగర్జన బహిరంగ సభకు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అధ్యక్షత వహించగా, కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లమల్ల జన గర్జనతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పతనం ఖాయమైందని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 6 గ్యారంటీలపై ప్రజలను ప్రశ్నలు సంధించగా రైతు భరోసా వచ్చిందా కల్యాణ లక్ష్మి తులం బంగారం వచ్చిందా.. అని కేటీఆర్ ప్రశ్నలు సంధించగా.. ప్రజల నుంచి సమాధానం రాలే రాలే..? కళ్యాణ లక్ష్మి తులం బంగారం వచ్చిందా.. ప్రజల నుంచి రాలే రాలే అని రైతుల నుంచి ప్రజల నుంచి సమాధానాలు వచ్చాయి. గతంలో అచ్చంపేట ప్రాంతానికి 13 వేల 50 కోట్లతో అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు టెండర్లు మంజూరు చేస్తే.. నల్లమల్ల ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు వృద్ధులు యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడి సొమ్మసిల్లి పోతున్నారని ఆయన ఆరోపించారు. అచ్చంపేట నల్లమల్ల జన గర్జన ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ఖాయమైందని, లోకల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కెసిఆర్ జపం తప్ప తిట్ల పురాణం తప్ప వేరే పని లేదని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలుకు అసాధ్యం కానీ 6 గ్యారంటీలు 420 హామీలతో ప్రజలకు మోసం చేసి గద్దెనెక్కిందని ఆయన దూయబట్టారు. రైతు బోనస్ పథకం బోకాస్ పథకం అయిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ ప్రజలకు ఆరు గ్యారెంటీలతో మోసం చేశారని? లెక్కలు ఈ విధంగా ఉన్నాయని వృద్ధులకు పెన్షన్ పెంచుతామన్న నేపథ్యంలో ఒక్కొక్క వృద్ధునికి 44 వేల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ ఉన్నదని. 55 వేల రూపాయలు రైతు బంధు ఒక్కొక్కరికి బాకీ గా ఉన్నారని.. కళ్యాణ లక్ష్మి పథకం 8 లక్షల మంది రూపంలో 8 లక్షల తులం బంగారం బాకీ ఉన్నదని సూటిగా ప్రశ్నించారు. గతంలో ఏ ముఖ్యమంత్రి లు మాట్లాడని విధంగా రేవంత్ రెడ్డి కంటి గుడ్లు పీకి గోటిలాట ఆడతావని.. కడుపులో ఉన్న పేగులు మెడలో వేసుకుంటానని ఒక సీఎం మాట్లాడడం హాస్యస్పదమన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులను మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 90 శాతం ప్రాజెక్టులను పూర్తి చేసి 90 వేల ఎకరాలకు సాగునీళ్లు అందించడం జరిగిందన్నారు. కానీ పాలమూరు ముద్దుబిడ్డ 10 శాతం పూర్తి చేయడానికి ఎందుకు వివక్షత చూపుతున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు. అచ్చంపేట నియోజకవర్గానికి ప్రజల అభీష్టం మేరకే మంచి నాయకుని ఎన్నుకుంటామన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో జన గర్జన సభకు 15వేల మంది తరలి రావడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పతనం నల్లమల్ల గడ్డ నుంచి ప్రారంభం అయిందని కేటీఆర్ జోష్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో రుణమాఫీ మాత్రం చారణ అయిందని, ఇంకా బారానా బాకీ ఉందని ఆయన రైతులకు వివరించారు. అదేవిధంగా అచ్చంపేట ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. జనగర్జన సభకు వేలమంది తరలిరావడం హర్షించదగ్గ విషయమని తద్వారా పార్టీ శ్రేణులకు శిరస్సు వహించి కృతజ్ఞతలు తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలో జన గర్జన సభకు కేటీఆర్ వస్తున్నారని నాయకులకు ప్రజలకు తెలుపగా.. ఒక్క మాటతో రైతులు ప్రజలు సభకు తరలివచ్చారని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లోకల్ బాడీ ఎన్నికల నేపథ్యంలో అచ్చంపేట ప్రాంతం నుంచి గులాబీ జెండా రెపరెపలాడం ఖాయమన్నారు. అదేవిధంగా ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలో నికార్సైన కార్యకర్తల

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం.. కాలి బూడిదైన వస్తువులు

**-లక్ష్మీపల్లి గ్రామంలో ఈరోజు షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వనపర్తి జిల్లా బీజేపీ నాయకులు డి నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి**



**చిన్నంబావి.మండలం సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల కేంద్రంలోని లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన మేకల శైలజ మేకల శేఖర్ యాదవ్ ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో గ్రామానికి చెందిన మేకల శైలజ, మేకల శేఖర్ యాదవ్ (భరత్ రిపోర్టర్) చెందిన ఇంటిలో మంటలు చెలరేగాయి. ఇంట్లో ఎవరూ లేని సమయంలో మంటలు వ్యాపించి బీరువాలో ఉన్న దుస్తులు, ఫర్నిచర్, గృహోపకరణాలు, తినుబండారాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. గ్రామస్థులు గమనించి నీటితో మంటలను చల్లార్చి మరింత విస్తరించకుండా మంటలను ఆర్పేశారు అయినప్పటికీ ఇల్లు పూర్తిగా బూడిద కావడంతో కుటుంబం కట్టుబట్టలతో బయటపడింది. ఈ ఘటనపై స్పందించిన మేకల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, ఉదయం 6 గంటలకు దుర్గామాత పూజా కార్యక్రమానికి హెూమం చేయడానికి మా దంపతులు వెళ్లడ%శీ% జరిగిందన్నారు, అదే సమయంలో ఇంటి వద్ద షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. అలాగే బిజెపి నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు బీజేపీ వనపర్తి జిల్లా నాయకులు డి. నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి బి. శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ కుటుంబాన్ని పరామర్రించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వమే కాకుండా పార్టీ తరఫున కూడా సహాయాన్ని అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు ప్రభుత్వం నుండి ఆ కుటుంబానికి తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అన్నారు .గ్రామస్థులు బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని కోరుతున్నారు. ఇల్లు ఇచ్చే విధంగా చూడాలని గ్రామస్తులు కోరారు ఈ కార్యక్రమంలోబిజెపి వనపర్తి జిల్లా డి నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి బి శ్రీశైలం ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రాష్ట్ర పెద్దిరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన సోమనాద్రిజి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 28:** అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,గద్వాల మాజీ జెడ్పీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామానికి చెందిన వ్యక్తులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ముష్టి బుచ్చన్న కి 32,500/-రూపాయలు గొల్ల పెద్దా లక్ష్మణ కి 29000/- రూపాయలు చెక్కులను ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సొమనాద్రి పోతురాజు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాశపోగు బీచుపల్లి జి, వెంకటేశ్వరులు, టీ, నారాయణ, సిరాజ్ మిరాజ్,ై s .బలరాముడు, కమ్మరి కృష్ణయ్య, గొల్ల పెద్ద బండ్లయ్య కె.చిన్న వీరన్న, నాయకి రాజు, జకీర్ పాషా కె.కొండన్న, బి.మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కార్పాముల గ్రామం లో బూత్ వారిగా మాన్ కీ బాత్ విక్షణ కార్యక్రమం.

**కొల్లాపూర్ సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి.** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దూరదర్శన్ ద్వారా 126వ మన్ కీ బాత్ కార్యక్రమంను పెద్ద కొత్తపల్లి మండలం పెద్ద కార్పాముల గ్రామం లో 21,22,23,25 వ బూత్ లల్లో వీక్షించడం జరిగింది.మన్ కీ బాత్ కార్యక్రమ .దేశాన్ని ఉద్దేశించి ప్రియతమ ప్రధాని మాట్లాడుతూ. భారతదేశంలో జరుగుతున్న అనుభూతులను ,అనేక అంశాలను ప్రస్తావించడం జరిగింది.ఇప్పుడు దేశంలో జీఎస్టీ పొదుపు ఉత్సవము (దీపావళి దసరా పండుగల సందర్భంగా) జరుగుతుందని జీఎస్టీ తగ్గింపు ద్వారా దేశ ప్రజలకు నిరుపేదలకు అందుతున్న లాభాన్ని వివరించడం జరిగింది.మొదటగా కేరళకు చెందిన ఇద్దరు మహిళ నావిగేషన్ కమాండోస్ దాల్ని మరియు రూప ల సాహసోపేత సముద్ర యాత్ర గురించి వారి తో ముఖాముఖి దేశ ప్రజలకు తెలిజేయడం జరిగింది , ఈ యాత్ర విశేషాలు వింటుంటేనే వెంట్రుకలు నిక్కపొడిచేలా వారి ద్వారా యాత్ర సాగిన తీరు విశయాలను ప్రత్యక్షంగా వీక్షించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను.మరొక దేశభక్తి గీత రచయిత గాయకుడు భూపేన్ హజారిక జయంతి ఉత్సవాలను గుర్తు చేయడం జరిగింది వారి గానం ద్వారా ఈదేశ ప్రజలను ఎంతో ప్రేరణ కల్పించిన గొప్ప గాయకుడిగా అభివర్ణించారు, అదేవిధంగా స్వయంసేవక్ సంఘం (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల విశిష్టత , దేశ నిర్మాణంలో ఆర్ఎస్ఎస్ యొక్క పాత్ర ఎంతగా ముడిపడి ఉందో తెలియజేయడం జరిగింది. అక్టోబర్ సెకండ్ గాంధీ జయంతి రాబోతున్న సుభ సందర్భంగా భారతీయులంతా స్వదేశీ తయారీ వస్తువులనే కొనేవిధంగా స్వదేశీ జాగరణ వల్ల దేశంలో ఉత్పత్తి ఉత్పాదకత, ఉద్యోగం కల్పన పెరుగుతుంది కావున ప్రతి ఒక్కరూ స్వదేశీ తయారీ వాడాలని సూచించడం జరిగింది.వాల్మీకి జయంతి



7వ తేదీ అక్టోబర్ ను ప్రస్తావిస్తూ వాల్మీకి తన రచన ద్వారా శ్రీమద్రామాయణ మహాకావ్యాన్ని శ్రీరాముల వారి ఘన కీర్తిని ఈ దేశానికి తెలియపరచిన గొప్ప రచయిత వారి రచన ద్వారా మనమంతా స్ఫూర్తి పొందడం జరిగిందని రామ జన్మభూమి నిర్మాణానికి ఇది తోడ్పడిందని తెలియజేశారు.రాబోయే దీపావళి దసరా పండుగలకు అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ పండగల సందర్భంగా అందరూ స్వదేశీ తయారీ ఉత్పత్తులను కొనాలని మరొక్కసారి సూచిస్తూ వారి ప్రసంగాన్ని ముగించారు.కావున మనమందరం గౌరవ నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశ అభివృద్ధికి, రక్షణకు , సాంస్కృతి పరిరక్షణకు నడుము కట్టి వికసిద్భారత్ లక్ష్యంగా ముందుకు సాగాలనికోరుకుంటూ అని మాట్లాడారు. కార్యక్రమంలో.మేకల శివ బీజేవైయం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్. భారతీయులత పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ప్రతి ఒక్కరూ భక్తి భావంతో కలిగి ఉండాలి

మాజీ జాతీయ బిసి కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి



**శాకాంబరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకుదర్శనమిచ్చారు కల్వకుర్తి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని మాజీ జాతీయబీసీ కమిషన్ నెంబర్ తల్లోజు ఆచారి అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గత ఆరు రోజులు గా 37 వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం జరుగుతుంది అని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి లు తెలిపారు. ఆదివారం 7 వ రోజు శ్రీ శాకాంబరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు, దంపతలచే కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బిజెపి పార్టీ నాయకులు శాకాంబరీ దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అయనకు దేవాలయం చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ మన పెద్దలు సంపద, సనాతన ధర్మం, హిందూ సంస్కృతి సంప్రదాయాలను మనకు అందించారు అని ఇప్పుడు సంపదను కాపాడుకుంటూ, సనాతన ధర్మాన్ని మన పిల్లలకు నేర్పాడం లేదు అని అన్నారు, దైవ భక్తి,దేవతల చరిత్ర గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఆచారి ని,కండె హరిప్రసాద్ ను, స్థానిక బిజెపి పార్టీ నాయకులను దేవాలయం చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా మెమెంటో తో సన్మానం చేశారు. అనతరం పట్టణానికి చెందిన జే ఎస్ డాన్స్ అకాడమీ నిర్వాహకులు శేఖర్ ఆద్వర్యంలో చిన్నరులచే నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది డాన్స్ మాస్టర్ శేఖర్ ను చిన్నారులను మెమెంటో తో సన్మానం చేశారు. ఆనంతరం వాసవి క్లబ్ అంతర్జాతీయ ఆద్వర్యంలో పది, ఇంటర్, డిగ్రీ లో 98 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు 10 వేల రూపాయల స్కాలర్ షిప్ పట్టణానికి చెందిన 5 మంది విద్యార్థులకు ఈరోజు వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు,అధ్యక్షుడు బాదం రాఘవేందర్ లు అందజేశారు. ఈసందర్భంగా దేవాలయం చైర్మన్, వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ పేద విద్యార్థులకు, మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఉన్నత చదువులకు ఎంతో సహాయం గా ఉంటుంది అని తాను ఇలాంటి ప్రోత్సాహం కోసం 5 లక్షలు 50 మందికి కి సహాయం అందించడం జరిగింది అన్నారు. ఆదే విధంగా సంప్రదాయ బద్ధంగా దుస్తులు అలంకారం తో దేవాలయానికి వచ్చిన మహిళల కు లక్కీ డ్రా ద్వారా ఎంపికైన ఇద్దరికీ రాచూరి రాంమోహన్ సహకారంతో బహుమతులు అందజేశారు. ఆనంతరం పెద్ద మంగళ హారతి దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబ తరుణ్ లు తెలిపారు ఈ కార్యక్రమంలో కల్వ మనోహర్, కృష్ణయ్య, కల్వ రమేష్, శేఖర్, నరసింహ, వెంకటేష్, బిజెపి నాయకులు దుర్గాప్రసాద్, కృష్ణ గౌడ్, బండాల రామచంద్రారెడ్డి, బోడ నరసింహ, రవి గౌడ్, పట్టణ అధ్యక్షులు బాబి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, నాయకులు సభ్యులు మహిలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 28 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనం గా జరుగుతున్నాయి. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయం లో మెప్మా, డి.పి.ఆర్.ఓ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్, అగ్నిమాపక శాఖ, ఎస్.సి.కార్పొరేషన్ శాఖల నుండి పెద్ద ఎత్తున మహిళలలు కుటుంబ సభ్యులతో హాజరై బతుకమ్మ పాటలకు లయబద్దంగా బతుకమ్మ లు ఆడారు. పెద్ద ఎత్తున హాజరైన మహిళలకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్28** :నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగా రెనివట్ల రోడ్డులో కంటి ఆసుపత్రి నిర్వహిస్తున్న రమేష్ నాయక్ అనే వ్యక్తి అదృశ్యం కావడంతో ఆదివారం ఆయన తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.అతడిని గాలించడానికై రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పంపినట్లు తెలిపారు.అదృశ్యమైన వ్యక్తి ఆదివారం ఉదయం 5 గంటలకు తిరుపతి లేదా శ్రీశైలం వెళ్తానని తన స్నేహితునికి చెప్పి ఫోన్ ఇంట్లోనే వదిలివేసి వెళ్ళినట్లు తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## సురక్షిత ప్రాంతాలకు వెళ్ళండి



**కృష్ణ సెప్టెంబర్28(ప్రజాజ్యోతి)** ఎగువన కురుస్తున్న వర్షాలతో భీమా నదికి వరద ఉధృతి పెరగడంతో కృష్ణ నదికి 520000 క్యూసెక్కుల నీటి ప్రవాహంతో ఉధృతంగా ప్రవహిస్తునందున నారాయణపేట్ జిల్లా కృష్ణ మండలం హిందూపూర్ గ్రామ శివారులోని వాసు నగర్ కాలనీలో నీటి పెరుగుతుండటంతో స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై నవీద్ ఆ ప్రాంతంలో పర్యటించారు.అనంతరం వారు మాట్లాడుతూ మరింత వరద పెరిగే అవకాశం ఉందని, స్థానికులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.అలాగే నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో సంబంధిత అధికారులకు లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డైలీ వేజ్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలని...

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రికి వినతి

**కల్వకుర్తి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి పర్మినెంట్ చేయాలని కోరుతూ కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజా నర్సింహ కు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ తాలూకా ఇంచార్జి పులిజాల పరశురాములు మాట్లాడుతూ.. ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్లకు 212 జీ.ఓ ను సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాలు సర్వీస్ ఉన్న వారందరినీ పర్మినెంట్ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వారికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వారికి వేతనంతో కూడిన వారాంతపు సెలవులు కూడా మంజూరు చేయాలని అన్నారు. పూర్తి కాలం పనిచేస్తున్న వర్కర్లకు పూర్తిగా వేతనాలు చెల్లించాలని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ వారికి ఐదు లక్షల తగ్గకుండా



ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మబ్బు సాయన్న, నేరటి మల్లేష్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో డైలీ వేజ్ వర్కర్స్ అలివేల, బుజ్జి, యాదమ్మ, బాలకిష్టమ్మ, నర్సమ్మ, పద్మ, జానకమ్మ, నీల, రుకున్నమ్మ, రవి. ఖాజాబీ, తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా మారిన ఖాజీపూర్ రహదారి

వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు
రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని ప్రజల ఆవేదన

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి సెప్టెంబర్28:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని కాజీపూర్ గ్రామానికి వెళ్లే రహదారి గుంతలుగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కోట్ల రూపాయలతో ఖాజీపూర్ గ్రామానికి ప్రభుత్వం రోడ్డు మంజూరు చేయడం అయిన కూడా ఖాజీపూర్ రోడ్డు ప్రక్కల మట్టి తీసి వదిలేయడం జరిగింది. ఖాజాపూర్ గ్రామ రోడ్డును తొందరగా పూర్తి చేయాలని వాహనదారులు కోరుతున్నారు. మద్దూర్ మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలతో అని ప్రజలు ఆరోపిస్తున్నారు. మద్దూర్ మండల కేంద్రం నుంచి ఖాజీపూర్ వరకు కోట్ల రూపాయలతో గతంలో బీటీరోడ్డు నిర్మాణం ప్రారంభించారు కానీ పనులు జరగడం లేదు. రోడ్లు



గుంతలమయంగా కావడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డు మార్గం ద్వారా కర్ణాటక పరిసర ప్రాంతమైన యానగుంది వరకు ద్విచక్ర వాహనలు, కార్లు, బస్సులలో ప్రజలు ఎక్కువగా ప్రయాణాలు సాగిస్తుంటారు. అధ్వానంగా మారిన రోడ్లను అధికారులు స్పందించి వెంటనే బాగు చేయించాలని వాహనదారులు కోరుకుంటున్నారు. నడిరోడ్డుపై కల్వర్టు శిథిలా వ్యవస్థకు చేరి గుంతగా మారింది.

# భవానీ మాత కరుణాకటాక్షాలు ఎల్లపుడు తోడుండాలి

కె విజయకుమార్ భవానీ మాత వద్ద అన్నప్రసాద వితరణ



**చిన్నంబావి మండలం సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో దేవి.శరన్నవరాత్రుల్లో భాగంగా బొడ్రాయి దగ్గర ఏర్పాటుచేసిన భవాని మాత ఆలయంలో ఈరోజు కే విజయ్ కుమార్ భవాని మాత ఆలయంలో పాల్గొనడం ఎంతో.ఆనందదాయకమని అమ్మవారిని పూజిస్తే మానసిక ప్రశాంతత, భద్రత లభిస్తాయని మన విశ్వాసమని అమ్మవారి సంపూర్ణ అనుగ్రహం అందరిపై ఉండాలన్నారు. అలాగే అమ్మ దుర్గమ్మ తల్లి అందరినీ అనుగ్రహించవమ్మాదశరన్నవరాత్రి ఉత్సవాలలో ఈరోజు శ్రీ మహా చండీ దేవి అలంకరణతో దర్శనం అమ్మవారిని దర్శించుకున్న ,12వ వార్డ్ నెంబర్ కేతపాగ విజయ్ కుమార్ గత 2 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం రకరకాల మండపాలతో, అందరినీ ఆకర్షించే అద్భుతమైన అమ్మవారి విగ్రహాలతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భవానీ మాత ఆధ్వర్యంలో బీసీ కాలనీవాసులు అందరి ఆకాంక్షలు నెరవేర్చే ఆ జగన్మాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సంవత్సరం కూడా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రముఖ అర్చకుడు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న క్రమంలో.. కేతపాగ విజయ్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన వితరణ చేశారు ఈ సందర్భంగా కేతపగ విజయ్ కుమార్ మాట్లాడుతూ అందరికీ కొంగు బంగారమైన దుర్గామాత అమ్మవారు పూజా కార్యక్రమాలను నవరాత్రుల పాటు ఎలాంటి తారతమ్య భేదాలు లేకుండా నిర్వహించుకోవాలని, శాంతియుతంగా సమ భావనతో, అందరూ కలిసిమెలిసి భేద భావాలు లేకుండా పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. అమ్మవారి పూజ కార్యక్రమానికి హాజరైన అమ్మవారిని దర్శించుకున్న విజయకుమార్ ను నిర్వాహకుడు భవాని మాత శాలువాలతో సన్మానించి సత్కరించారు. విజయకుమార్ దుర్గామాతను సందర్శించి దర్శించుకోవడం పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో నిర్వాహకుడు భవాని మాత బృందం తోపాటు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు....

# ఆపలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**చిన్నంబావి మండలం, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** కొప్పునూర్ గ్రామంలో వివిధ అనారోగ్య సమస్యల కారణంగా మరణించిన వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఆర్థికంగా వెనకబడిన వారికి సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అనారోగ్యంతో కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎంతో బాధాకరం. బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం" అని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, ఉమ్మడి మండలాల ఇంచార్జ్ గోవిందు శ్రీధర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్, ఏపీ వెంకట్రామారెడ్డి, ఆనంద్ యాదవ్, తగరం కురుమయ్య, వద్దేమాన్ రామకృష్ణుడు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన యువత.



**కొల్లాపూర్ సెప్టెంబర్ 28( ప్రజా జ్యోతి)** భగత్ సింగ్ 118 వ జయంతి వేడుకలను కోడేరు మండలం పసుపుల గ్రామంలో అధ్వారంలో విద్యార్థి గ్రామ యువత భగత్ సింగ్.చిత్రపటానికి పూలమాల లేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేటి యువతరానికి స్ఫూర్తి దాతగా రాబోయే భవిష్యత్తులో యువతరం భవిష్యత్తు ప్రణాళికకు రూపకల్పన పాలు తాగని చేసి యువతకు మార్గదర్శకాలు అయ్యారు, భారత స్వాతంత్ర్య సమరయోధుడు ,అసమాన ధైర్యసాహసాలకు ప్రతీక అయిన షహీద్ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్, యువతకు స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి దేశం కోసం పోరాడేందుకు స్ఫూర్తినిచ్చారు.ఆయన ఆలోచనలు, ధైర్యం మరియు సమాజంలో సమానత్వం, న్యాయం కోసం చేసిన పోరాటం నీతి ఈ రోజున కూడా మనలను ప్రేరేపిస్తుంది.భగత్ సింగ్ ఆశయాలైన స్వాతంత్ర్యం, సామాజిక న్యాయం,దేశభక్తిని కొనసాగించేందుకు కట్టుబడి ఉన్న వ్యక్తి కామ్రేడ్ భగత్ సింగ్ దేశ పురోగతి కోసం కృషి చేయాలని దేశ యువత విద్యార్థులకు పిలుపునిచ్చిన గొప్ప విప్లవ వీరుడు భగత్ సింగ్, నేడు దేశంలో రాష్ట్రంలో ప్రజా ,కార్మిక , యువత ,విద్యార్థి వ్యతిరేక విధానం అనుసరిస్తూ , మూడవిశ్వాసాలను పెంచి పోషిస్తూ ప్రజల మధ్య కులమత విద్వేషాలను రెచ్చగొడుతూ వాళ్ల రాజకీయ పబ్బం గడుపుకోవడానికి పాలకులు అనేక కుట్రలు పన్నుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో కామ్రేడ్ భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా. అయినా స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో ,కుల మతా అసమానతలకు వ్యతిరేకంగా పోరాటలు నిర్వహించాల్సిన బాధ్యత యువత,విద్యార్థులపై ఉందని అన్నారు.

## శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది...
## అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుంది : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సాయి కృపా అపార్ట్మెంట్ లో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది... అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్ పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు ఎండీ.ఖాదర్ (షన్ను భాయ్), భూలక్ష్మణ్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**కుత్బుల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దుందిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ (జన్నారం) బి ఆర్ ఎస్ 19 వార్డ్ ప్రెసిడెంట్ సోమరాజు మరియు బీజేపీ పార్టీ నుండి సుమారు 100 మంది కార్యకర్తలు ఎస్సీ సెల్ కన్వీనర్ సాల్మన్ రాజు, బాలరాజ్, కమలమ్మ, వెంకటష్, రాజు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు..ఆదేవిందంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమ లు చేస్తూ వస్తుందని, తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని హన్మంతన్న తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసీ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి , 126 డివిజన్ అధ్యక్షులు గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి: బిఆర్ఎస్ నాయకులు

**కుత్బుల్లాపూర్ :** 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ – 2 కి చెందిన ఎడ్విన్ పింటో (46), 125 – గాజుల రామారం డివిజన్ అంబేద్కర్ నగర్ లో నివాసం ఉండే జెంగలి బేతమ్మ భర్త నాగేష్ (38) లు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి జెంగలి బేతమ్మ కు (2,40,000/– రూపాయలు), ఎడ్విన్ పింటో కి (60,000/– రూపాయలు) విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించగా ఆయా డివిజన్ లకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య ధీమా, మా నాయకులు, కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమ ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే

## బతుకమ్మ సంబరాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న పద్మశాలి మహిళలు



**మల్దకల్ సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శరన్నవ రాత్రి ఉత్సవంలో భాగంగా కొత్తగా అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి,మొదటిరోజు నుండి మహిళామణులు పూజలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం సామూహిక కుంకుమార్చన నిర్వహించి,పద్మశాలి మహిళామణులు,పిల్లలు బతుకమ్మ ను పలు రకాల పూలతో అలంకరించి బతుకమ్మ పాటలు పాడి,సాంప్రదాయంగా గంగలో నిమ్మజనం చేశారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోమృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన దేశమోని లక్ష్మమ్మ, నకినముని నరసమ్మ, మృతి చెందారు. గ్రామస్తుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుల కుటుంబ గ్రామస్తుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇంటి పెద్దను కోల్పోవడం చాలా బాధాకరమని అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు. అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ దేశం వెంకటరెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, విజయ డైరీ చైర్మన్ కంకల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు గొడుగు చంద్రశేఖర్, నరేష్, యువజన నాయకులు తాంద్ర తిరుపతయ్య, నిజాముద్దీన్, గంజి రమేష్, కిషోర్, సత్యపాల్, ఆంజనేయులు, సురేష్, ఓర్స్ యాదగిరి, చింతకాయల లక్ష్మయ్య, పలుసా శ్రీకాంత్, కుమారి వెంకటేష్,రమేష్ ఉన్నారు.

# దసరా పండుగను పురస్కరించుకుని పారిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ

### పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి

**కూకట్ పల్లి :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ కు చెందిన పలువురు పారిశుద్ధ కార్మికులకు ఆదివారం వెల్ఫేర్ అసోసియేషన్, ఆలయ కమిటీ సంయుక్తంగా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి హాజరై దసరా పండుగను పురస్కరించుకొని పారిశుద్ధ కార్మికులకు దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో పండగలను నిర్వహించాలంటూ మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు, అదే విధంగా డివిజన్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింలు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, సలహాదారులు అనంత రాములు, ఆలయ కమిటీ అధ్యక్షులు ఆడెపు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, కోశాధికారి శంకర్ రెడ్డి, సభ్యులు తాటి కిరణ్, చంద్రయ్య, వెంకటేష్ చారి, మహేందర్ రెడ్డి, మల్లికార్జున్, లక్ష్మీ, శ్రీలత, సులోచన తదితరులు పాల్గొన్నారు.

